తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
సోమవారం
20 జూలై 2026
పేజీలు : 8
Follow :

# ప్రభాకరన్నా.. జర దేకో..


- సుల్తానాబాద్ బస్టాండ్ పై నజర్!! కరో!!
- అధ్వానంగా తయారైన సుల్తానాబాద్ బస్టాండు!!
- 40 సంవత్సరాలైనా అభివృద్ధికి నోచుకోని వైనం!!
- పందులు, కుక్కలు స్వైర విహారం!!
- తిరుగని ఫ్యాన్లు!! తుప్పు పట్టిన కుర్చీలు
- ప్రజా పాలన అంటే ఇదేనా?



**సుల్తానాబాద్,జూలై 19(జనంసాక్షి) :** రాష్ట్ర రవాణా శాఖ మంత్రి ప్రభాకరన్నా, సుల్తానాబాద్ బస్టాండ్ అద్వాన్నంగా తయారయ్యిందని, 40,సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోక ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని పలువురు, అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఆరు మండలాలకు నిలయంగా ఉన్నటువంటి సుల్తానాబాద్ బస్టాండ్ నిత్యం ప్రజల రద్దీతో రవాణాతో కలకలలాడుతోంది. కానీ ఇప్పటివరకు పాలకులు మాత్రం ఈ బస్టాండ్ పై దృష్టి సారించలేక పోయారన్న విమర్శలున్నాయి. సుల్తానాబాద్ బస్టాండ్ శిథిలావస్థకు చేరుకోగా గత సంవత్సరం క్రితం స్లాబ్ తీసివేసి, రేకులతో తాత్కాలిక మరమ్మత్తులు తూతూ మంత్రంగా చేసి చేతులు దులుపుకున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇంత పెద్ద బస్టాండ్కు రెండు ఫ్యాన్లు ఉన్నా కానీ, అవి తిరుగవు. తుప్పు పట్టిన కుర్చీలు వేసినా, అట్టి కుర్చీలలో ప్రయాణికులు కూర్చుండే పరిస్థితి లేదు. మనుషులు నిద్రించే బస్టాండులో కుక్కలు నిద్రపోతున్నాయి. విశాలమైన స్థలం ఉన్న పందులు స్వైరవిహారం చేస్తున్నాయి. సుల్తానాబాద్ బస్టాండులో కూర్చుండాలంటే దోమల బాధతో దుర్వాసనతో ప్రజలు భరించలేక పోతున్నారన్న ది జగమెరిగిన సత్యం. అప్పటి రవాణా శాఖ మంత్రి జానారెడ్డి 1986లో సుల్తానాబాద్ బస్టాండు ప్రారంభించారు. సుల్తానాబాద్ బస్ స్టాండ్,నిర్మాణం జరిగి, నేటికీ 40 సంవత్సరాలు గడుస్తున్నా,ఈ బస్టాండ్ ను పట్టించుకున్న నాథుడే కరువయ్యాడన్న,వాదనలు, విమర్శలు వినిపిస్తున్నాయి. ఇక బస్టాండ్ లో మరుగుదొడ్ల పరిస్థితి దారుణంగా ఉన్నాయి. ప్రయాణికులు

మిగతా 2లో






## సర్ పై ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ఠాకూర్ వీడియో కాన్ఫరెన్స్..



**గోదావరిఖని, జనంసాక్షి:** రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎంఎస్ రాజ్ఠాకూర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుంచి నియోజకవర్గ కార్పొరేటర్లు, ఇంచార్జీలతో సర్ కార్యక్రమంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్ ప్రక్రియ పూర్తి చేసేందుకు కేవలం 15 రోజుల సమయం మాత్రమే ఉందని,అందువల్ల ప్రతి ఒక్కరూ దీనిని అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని పని చేయాలని సూచించారు.ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి ఒక్క అర్హులైన ఓటరు వివరాలు నమోదు చేయించడం ప్రతి కార్పొరేటర్, ఇంచార్జి బాధ్యత అని స్పష్టం చేశారు. కొన్ని డివిజన్లలో సర్ పురోగతి కేవలం 40శాతానికి మాత్రమే పరిమితమైందని,అలాంటి డివిజన్లలో వెంటనే పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. ఇందుకోసం ఇంచార్జీలకు ప్రత్యేక సూచనలు ఇవ్వడం తో పాటు పనులను నిరంతరం పర్యవేక్షించేందుకు సూపర్వైజర్లను కూడా నియమించినట్లు తెలిపారు.ప్రతి ఒక్కరూ బీఎల్ఓలతో సమన్వయం చేసుకుంటూ ఇంటింటికీ వెళ్లి ఓటర్లను ప్రత్యక్షంగా కలవాలని, అర్హులైన ప్రతి ఒక్కరి వివరాలు నమోదు అయ్యేలా చూడాలని సూచించారు.'నేను డివిజన్ అధ్యక్షుడిని, నేను కార్పొరేటర్ను' అనే భావనతో కాకుండా, ప్రజల కోసం పనిచేసే కార్యకర్తలుగా ప్రతి ఇంటిని సందర్శించి ఒక్క ఓటరు కూడా మిగిలిపోకుండా సర్ ప్రక్రియను పూర్తి చేయాలని పిలుపునిచ్చారు.ఆగస్టు 3వ తేదీలోపు నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేసి రామగుండం నియోజకవర్గాన్ని రాష్ట్రంలోఆదర్శంగా నిలపాలని ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ఠాకూర్ కార్పొరేటర్లు, ఇంచార్జీలకు సూచించారు.ఈ కార్యక్రమంలో నగరపాలక మేయర్ మహంకాళి స్వామి, కార్పొరేషన్ అధ్యక్షుడు బొంతల రాజేష్, కార్పొరేషన్ కార్పొరేటర్లు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఎల్నినో ప్రభావంపై సమీక్షలో ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ఠాకూర్..



**గోదావరిఖని, జనంసాక్షి:** రామగుండం శాసనసభ్యులు ఎంఎస్ రాజ్ఠాకూర్ ఎల్నినో ప్రభావం నేపథ్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాల కలెక్టర్లు, అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, దుద్దిళ్ల శ్రీధర్బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎల్నినో ప్రభావం వల్ల ఏర్పడే పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు చేపట్టాల్సిన ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళికపై విస్తృతంగా చర్చించారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవా లని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతికి ప్రతీక "బోనం"

## పలు సంఘాల బోనాల పండుగలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 19 జనంసాక్షి :** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే మహత్తర పండుగ బోనాలు అని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా తెలిపారు. నగరంలోని కోటగల్లిలో గల కట్ట మైసమ్మ ఆలయం, నాందేవ్ వాడ గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల పండుగలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ఆషాఢ మాసం తెలంగాణకు ప్రత్యేక మాసం అన్నారు. గ్రామ దేవతలకు పూజిస్తూ.. వర్షాలు సమృద్ధిగా కురవాలని, పాడి పశువులు ఆరోగ్యంగా ఉండాలని కొలిచే పండగ అన్నారు. బోనాలు కేవలం పండుగ మాత్రమే కాదని, ఇది మన పూర్వీకుల సంప్రదాయాన్ని.. గ్రామదేవతల పట్ల ఉన్న విశ్వాసాన్ని తరతరాలకు అందించే ఆధ్యాత్మిక వేడుక అన్నారు.బోనం అంటే అమ్మవారికి సమర్పించే నైవేద్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మహిళలు పాలు, బెల్లంతో వండిన అన్నాన్ని.. కొత్త కుండలో పెట్టి, వేపాకులు, పసుపు, కుంకుమతో అలంకరించి తలపై మోసుకుంటూ అమ్మవారికి సమర్పిస్తారన్నారు. పోతరాజుల నృత్యాలు, ఘటం ఊరేగింపులు, రంగం వంటి సంప్రదాయాలు పండుగకు మరింత వైభవాన్ని తీసుకువస్తాయన్నారు. అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు కలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు చింతకాయల రాజేందర్, జ్యోతి మురళి, బంటు ప్రీతి ప్రవీణ్, కోటగల్లి మైసమ్మ ఆలయ ప్రతినిధులు దేవేందర్, గౌడ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.



## ఇంటి దొంగతనం కేసు ఛేదించిన కరీంనగర్ టౌన్ పోలీసులు.. ఇద్దరు అరెస్ట్

**కరీంనగర్ టౌన్, జూలై 19, (జనంసాక్షి)** కరీంనగర్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఇంటి దొంగతనం కేసును పోలీసులు వేగంగా ఛేదించి ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి చోరీకి గురైన సుమారు 25 గ్రాముల బంగారు ఆభరణాలు, 30 గ్రాముల వెండి ఆభరణాలు కలిపి రూ.93 వేల విలువైన సొత్తును స్వాధీనం చేసుకున్నారు.పోలీసుల వివరాల ప్రకారం.. జూలై 18న విద్యానగర్కు చెందిన అప్పాల లక్ష్మి ఇంటికి తాళం వేసి మానకొండూరుకు వెళ్లగా, గుర్తుతెలియని వ్యక్తులు ఇంటి తాళాలు పగులగొట్టి బంగారం, వెండి ఆభరణాలను అపహరించారు. బాధితురాలి ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు సాంకేతిక ఆధారాలు, సమాచార సేకరణ ఆధారంగా జూలై 19న రేకుర్తిలోని ఓ లాడ్జిలో నిందితులు ఎముండ్ల మౌనిక (28), జాతరగొండ మల్లేశం అలియాస్ మల్లేష్ (30)లను అదుపులోకి తీసుకున్నారు.ఈ కేసును సమర్థంగా ఛేదించిన క్రైమ్ టీమ్ సభ్యులు బషీర్ ఖాన్, మల్లయ్య, సాయికిరణ్, హరీష్లను సీఐ సృజన్ రెడ్డి అభినందించారు. ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లే సమయంలో విలువైన వస్తువులను సురక్షితంగా భద్రపరచుకోవాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు లేదా డయల్-100/112కు సమాచారం ఇవ్వాలని టౌన్ పోలీసులు ప్రజలకు సూచించారు.

# ఏడవ వార్డులో స్పెషల్ డ్రైవ్. లక్క పురుగుల భారి నుండి ప్రజలకు విముక్తి

## - మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ

**సుల్తానాబాద్,జూలై 19(జనంసాక్షి) :** నిత్యం గోదాముల నుండి వచ్చే లక్క పురుగులను నియంత్రించేందుకు చర్యలు చేపట్టినట్లు మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ స్పష్టం చేశారు. ఆదివారం ఏడవ వార్డు ప్రజలు విద్యార్థులు లక్క పురుగులతో, ఇబ్బందులు పడుతున్నారని వార్డు కౌన్సిలర్ ఉట్ల వర ప్రదీప్, చైర్మన్ దృష్టికి తీసుకువెళ్లగా, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే జయ రమణారావు ప్రదేశాల మేరకు, ఏడవ వార్డులో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి పర్యటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 7 ,వ వార్డుకు సంబంధించి, యాదవ నగర్ ప్రధాన సమస్య పక్కన ఉన్నటువంటి గోదాముల నుండి,లక్కపురుగులు భారీగా ఇళ్లలోకి చేరడం జరుగుతుందని, తద్వారా ప్రజలు ఇబ్బంది పడుతూ, స్కూలుకు వెళ్లే విద్యార్థులు అనారోగ్య బారిన పడడం జరుగుతుందని, దీనిని గమనించిన మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, అవార్డు కౌన్సిలర్ వర ప్రదీప్ వార్డులోని ఇంటి ఇంటికి తిరిగి మహిళలను తెలుసుకొని, సమస్య పైన యాజమాన్యంతో మాట్లాడి తక్షణమే చర్యలు చేపట్టా లని,రైతులకు సంబం ధించి పొలాల దగ్గర బావుల దగ్గర వోల్టేజీ సమస్య ఉన్నందున కరెంట్ అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని విజయ రమణారావును కోరారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ వరప్రదీప్ తో



పాటు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, వార్డు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కామారెడ్డి జిల్లాలో జాబ్ మేళా విజయవంతం

## పైడి ఎల్లారెడ్డి గారి సహకారంతో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు

**కామారెడ్డి ప్రతినిధి జులై 19 (జనం సాక్షి )**
తెలంగాణ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నేడుకామారెడ్డి లోనీ సాందీపని డిగ్రీ కళాశాలలోనిర్వహించిన జాబ్ మేళా విజయవంతమైందని తెలంగాణ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అసోసియేషన్ ఉత్తర తెలంగాణ జోన్ సెక్రెటరీ శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు.
ఆయన మాట్లాడుతూ సుమారు 23 కంపెనీలతో నిర్వహించిన జాబ్ మేళాలో 10, ఇంటర్,డిగ్రీ,బీటెక్,ఎంటెక్, డిప్లమా,ః ఫార్మసీ,ఓ ఫార్మసీ పూర్తి చేసిన 270 మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందని తెలిపారు. వివిధ కంపెనీల్లో ఉద్యోగం పొందుకున్న నిరుద్యోగులను పైడి ఎల్లారెడ్డి గారు అభినందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ కంపెనీల ఊఖీ లతో పాటు కళాశాల డైరెక్టర్ బాలాజీ రావు,ప్రిన్సిపాల్ సాయిబాబా,మనోజ్, హేమారెడ్డి,రాజు దాస్,రాజశేఖర్, రామకృష్ణ, సురేష్,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# భీమేశ్వర ఆలయంలో భక్తుల రద్దీ..

## - సకాలంలో వర్షాలు కురవాలని ప్రత్యేక పూజలు



**వేములవాడ,జులై 19 (జనంసాక్షి):** ఆషాఢ మాసం సందర్భంగా వేములవాడలో భక్తుల సందడి నెలకొంది బద్దిపోచమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఆషాఢ మాసం , వర్షాకాలం సందర్భంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో భక్తుల రద్దీ నెలకొంది. ఆదివారం కావడంతో ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలు సమృద్ధిగా పండాలని, రైతులు సుభిక్షంగా ఉండాలని, లోకకల్యాణం చేకూరాలని భక్తులు శ్రీ భీమేశ్వర స్వామివారిని వేడుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయానికి చేరుకున్న భక్తులు స్వామివారికి కోడెమొక్కులు చెల్లించుకుని, అభిషేకాలు, మహాలింగార్చన, నిత్య కళ్యాణం, చండీ హోమం, శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం తదితర ఆర్జిత సేవల్లో పాల్గొన్నారు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించి ఆశీస్సులు పొందారు.?అలాగే ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని భక్తులు శ్రీ బద్దిపోచమ్మ అమ్మవారికి బోనాలను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిర్వహించే బోనాల పండుగలో భాగంగా అమ్మవారిని దర్శించుకుని తమ కుటుంబ సభ్యుల ఆయురారోగ్యాలు, సుఖసంతోషాల కోసం మొక్కులు తీర్చుకున్నారు. వర్షాకాలంలో శివారాధనకు విశేష ప్రాధాన్యం ఉందని ఆధ్యాత్మిక గ్రంథాలు పేర్కొంటున్నాయి. ఈ కాలంలో పరమశివుడిని అభిషేకించి ఆరాధించడం ద్వారా సకాలంలో వర్షాలు కురిసి ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవిస్తారని భక్తుల విశ్వాసం. ఆలయానికి విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఆలయ అధికారులు తగిన ఏర్పాట్లు చేశారు. భక్తులు సౌకర్యవంతంగా స్వామివారిని దర్శించుకునేలా అన్ని సదుపాయాలను కల్పించారు.

# అమ్మవారి కటాక్షం అందరిపై ఉండాలి

## - ఆషాఢ బోనాల మహోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్



**వేములవాడ, జూలై 19 (జనంసాక్షి):** అమ్మవారి కటాక్షం అందరి పై ఉండాలనీ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆషాఢ మాసం బోనాల ఉత్సవాల సందర్భంగా వేములవాడ పట్టణంలోని రెడ్డి సంక్షేమ సంఘం,వేములవాడ పట్టణ ఆర్యవైశ్య సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ అమ్మవారి కటాక్షంతో రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, రైతులకు మంచి వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని ప్రార్థించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించే ఈ ఉత్సవాలు సమాజంలో ఐక్యతను,ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు, నాయకులు పాల్గొన్నారు.



# 14వ వార్డు కౌన్సిలర్ పద్మ అబ్బయ్య గౌడ్ చొరవతో వాటర్ ట్యాంకు మెట్ల నిర్మాణం

**సుల్తానాబాద్.జూలై 19(జనంసాక్షి) :** మున్సిపల్ పరిధిలోని 14వ వార్డులో ట్యాంక్ మెట్లు లేక గత మూడు సంవత్సరాల నుండి ట్యాంక్ శుభ్రం చేయలేకపోవడం వల్ల పూసాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పెద్దపల్లి. శాసనసభ్యులు ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణా దృష్టికి తీసుకువెళ్లగా, జయ రమణారావు ఆదేశాల మేరకు, మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ ఆధ్వర్యంలో మెట్లు నిర్మాణం చేయడం జరిగిందని 14వ వార్డు కౌన్సిలర్ వేగోళం పద్మ అబ్బయ్య గౌడ్ తెలిపారు. ఎమ్మెల్యే జయ రమణారావుకు,మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ,కమిషనర్ తిప్పరాజు రమేష్ లకు,వేగోళం పద్మ అబ్బయ్య గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

### నేడు ఎమ్మెల్యే విజయరమణారావుచే బస్తిదవఖాన కు శంకుస్థాపన- కౌన్సిలర్ వర ప్రదీప్

**సుల్తానాబాద్,జూలై 19(జనంసాక్షి) :** నేడు ఏడవ వార్డు యాదవ నగర్ లో బస్తి దవాఖాన నూతన భవన నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుచే శంకుస్థాపన కార్యక్రమం ఉందని ఏడవ వార్డు కౌన్సిలర్ఉట్లవర ప్రదీప్ తెలిపారు. పార్టీ శ్రేణులు అభిమానులు ఏడవ వార్డు ప్రజలు హాజరై విజయవంతం చేయాలని వర ప్రదీప్ పిలుపునిచ్చారు.




# వర్షాలు సమృద్ధిగా కురువాలని ముస్లింల సర్వమత ప్రార్థన



**సుల్తానాబాద్,జూలై 19(జనంసాక్షి) :** వర్షాలు కురువాలని ఆదివారం,సుల్తానాబాద్ ఈద్గా,లో ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో,సర్వమత ప్రార్థనలు చేశారు. సమృద్ధిగా వర్షాలు కురిపించి రైతుల పట్ల వరుణుడు కరుణించి ,పంటలు సమృద్ధిగా పండాలని,రైతుల,మూగజీవాల,ప్రజల కష్టాలు తీర్చాలని అల్లాహ్ ను ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున తరలి వచ్చి నమాజ్ లో పాల్గొన్నారు.

# ప్రభాకరన్నా.. జర దేకో..

మరుగు దొడ్ల లోకి వెళ్లలేక దుర్వాసనతో ముక్కు మూసుకుంటున్నారు. త్రాగు నీరే లేదు. ఈ బస్టాండ్ ద్వారా ఎన్నో ఆదాయ మార్గాలున్న, ఆచరణలో పెట్టకపోవడంతో బస్టాండ్ పరిస్థితి దుర్భరంగా మారింది. సుల్తానాబాద్ మెయిన్ రోడ్ నడిబొడ్డున బస్టాండ్ కు విశాలమైన స్థలం ఉన్నా కానీ, నూతనంగా అన్ని హంగులతో నూతన బస్టాండు నిర్మాణం చేయాల్సిన పాలకులు ప్రజాప్రతినిధులు సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో సుల్తానాబాద్ ప్రజలకు శాపంగా మారింది. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్న, ప్రజా ప్రభుత్వం అంటూ గొప్పలు చెప్పుకోవడమే కానీ, ఇప్పటివరకు ఈ బస్టాండు అభివృద్ధి చేద్దామన్న ఆలోచన పాలకులకు రాకపోవడం సిగ్గుచేటు. నిత్యం ఇదే హైవే రోడ్డుపై ఎంతోమంది మంత్రులు ఎమ్మెల్యేలు ప్రయాణిస్తున్న కానీ, సుల్తానాబాద్ బస్టాండు గుర్తుకు రాకపోవడం దురదృష్టకరం. స్థానిక ప్రజా ప్రతినిధులకు కూడా సోయిలేకపోవడం చూస్తుంటే ఇది ప్రజా పాలన, లేక ప్రజా వంచన పాలన అన్న రోజులు గుర్తుకు వస్తున్నాయి. గత పది సంవత్సరాల బి ఆర్ ఎస్ పాలనలో సుల్తానాబాద్ బస్టాండ్ అభివృద్ధికి నోచుకోక ఆమడ దూరంలో లక్ష్యానికి గురి అయ్యింది. కరీంనగర్ ఉమ్మడి జిల్లా సీనియర్ కాంగ్రెస్ నేతగా, విద్యార్థి దశ నుండే అంచలంచలుగా, ఎదిగి కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రిగా ఉన్నటువంటి పొన్నం ప్రభాకరన్నా, సుల్తానాబాద్ బస్టాండ్ పై ఒక్కసారి దృష్టి పెట్టి అభివృద్ధి చేయాలని పలువురు ప్రజలు మేధావులు ప్రజాస్వామ్యవాదులు కోరుతున్నారు.



# తెలంగాణ అస్తిత్వమే సేన నినాదం

## పంచ జన్య సంకల్ప సభలో కల్వకుంట్ల కవిత

**కోరుట్ల జులై 19 (జనం సాక్షి )**
తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత. కోరుట్లలో జరిగిన పంచ జన్య సంకల్ప సభలో వేలాది మంది ప్రజలు పాల్గొన్నారు. తెలంగాణ రక్షణ సేన అధినేత కల్వకుంట్ల కవిత కోరుట్ల సభలో పాల్గొని ప్రస్తుత గత ప్రభుత్వాలపై, ప్రస్తుత ప్రభుత్వం పై ఘాటైన విమర్శలు చేశారు. గతంలో తాను టిఆర్ఎస్ లో ఉన్నప్పుడు కూడా అనేక విషయాలపై ముక్కుసూటిగా ప్రశ్నించడంతోనే తనను కొందరు కుట్ర చేసి పార్టీ నుంచి బయటకు పంపేలా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏదేమైనా సామాజిక న్యాయం జరగని పార్టీలలో ఉండడం కంటే బడుగు బలహీన వర్గాలైన బీసీ, ఎస్సీ ఎస్టీమరియు మైనారిటీ వర్గాలకు అండగా ఉండటమే ముఖ్యం అనిపించి అంతర్జాతీయ నిపుణులతో చర్చించిన తర్వాతనే నూతన పార్టీ తెలంగాణ రక్షణ సేన ఆవిర్భవించిందని తెలిపారు. తమ పార్టీ అధికారంలోకి రాగానే బీసీలకు ప్రభుత్వం ఇస్తానన్న 42 శాతం రిజర్వేషన్ గురించి నిర్ణయం తీసుకుంటామని,ఎస్సీ ఎస్టి,మైనారిటీలను సామాజిక న్యాయం జరిగేలా చూస్తామన్నారు. మహాభారతంలో శ్రీకృష్ణుడు అధర్మంపై యుద్ధం చేసే ముందు పాంచ జన్యం పూరించాడు. ఆయన స్ఫూర్తితోనే నేను కూడా పేదల కోసం ఐదు కీలక అంశాలను లక్ష్యంగాలు చేసుకొని రాజకీయ పార్టీగా మీ ముందుకు వచ్చానన్నారు . విద్య, వైద్యం ఉపాధి పేదరిక నిర్మూలన , అవినీతి అంతం స్పష్టమైన అవగాహనతో మీ ముందుకు వస్తున్నాను. అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుపేద తల్లిదండ్రులైన తమ పిల్లలకి లక్షలు ఖర్చు చేసి కార్పోరేట్ విద్యానందిస్తున్నారు. అలాంటి లక్షల విలువ చేసి కార్పొరేట్ విద్య నేను మీ బిడ్డలకు అందుబాటులోకి తీసుకొస్తాను అన్నారు. వైద్యం అందగా ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్న సందర్భంలో తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలందరికీ కార్పొరేట్ లెన్త్ అందిస్తానని,విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ఉపాధి లేక బిక్కుబిక్కుమంటే ఎదురుచూస్తున్న సందర్భంలో వారికి అద్భుతమైన ఉపాధి అవకాశాలు కల్పిస్తామని అవినీతి లేని రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దామని తెలిపారు. బీసీ ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ వర్గాలకు ప్రభుత్వంలో ప్రత్యేక ప్రాధాన్యత కల్పిస్తామని, అదేవిధంగా ఈ సామాజిక వర్గాలకు మరిన్ని పథకాలతో సామాజిక న్యాయం జరిగేలా చూస్తామని అన్నారు. రైతులను రాజులుగా చేసి చూపిస్తామని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం కూడా




వారిని మోసం చేస్తుందని విమర్శించారు. వాళ్లకు 50% రైతులకు ఇప్పటికీ రుణమాఫీ కాలేదు రైతులంటే ప్రభుత్వానికి అంత చులకన వారికి సకాలంలో పంటల కోసం యూరియా కూడా అందరి పరిస్థితి అందుకే రైతును రాజులు చేసి చూపిస్తాం ప్రతి ప్రభుత్వ ఆఫీసులో రైతుల కోసం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేస్తామన్నారు. ప్రజలందరూ తెలంగాణ రాష్ట్రంలో ఆర్థిక స్వావలంబన సాధించేలా తెలంగాణ రాష్ట్ర రక్షణ సేన చూస్తుందని తెలిపారు.



## తెలంగాణ రక్షణ సేనలు పార్టీ లో చేరిన డాక్టర్ రఘునందన్ రావు

**కోరుట్ల, జులై 19(జనం సాక్షి )**
తెలంగాణ రాష్ట్ర ప్రజల మనోభావాలకు అనుగుణంగా అదేవిధంగా కోరుట్ల నియోజకవర్గ ప్రజల ఆకాంక్షలను తీర్చే విధంగా సమస్యలపై గలమెత్తుతూ పాంచ జన్య ప్రణాళికతో ముందుకు వస్తున్న తెలంగాణ రక్షణ సేనలో నేను సభ్యత్వం తీసుకుంటున్నందుకు చాలా గర్వంగా ఉంది అన్నారు. నియోజకవర్గ ప్రజల కోరిక మేరకే టిఆర్ఎస్ లో నేను చేరుతున్నానని ఆయన తెలిపారు. ప్రభుత్వంలోకి రాగానే పంచ జన్య లక్ష్యాలను టిఆర్ఎస్ సాధిస్తుందని సాట్ నియోజకవర్గ ప్రజలకు పూర్తిస్థాయిలో న్యాయం జరుగుతుందని తాను భావిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి నన్ను ఆశీర్వదించడానికి వేలాది సంఖ్య లో వచ్చిన కోరుట్ల నియోజకవర్గ ప్రజలకు నా అన్నదమ్ములకు అక్క చెల్లెళ్లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు.

# పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి బలమైన ఉద్యమం అవసరం..

- **బీఎంఎస్ కోల్ సెక్టార్ ఇంచార్జ్ కొత్తకాపు లక్ష్మారెడ్డి వెల్లడి..**
- **అఖిల భారతీయ కోల్ పెన్షనర్స్ మహాసంగ్ (బీఎంఎస్) ప్రథమ ద్వైవార్షిక మహాసభలో తీర్మానం..**
- **కనీస పెన్షన్ రూ.10వేలు చేయాలని డిమాండ్..**

**గోదావరిఖని, జనంసాక్షి:**
దేశవ్యాప్తంగా బొగ్గు గనుల పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి బలమైన సంఘటిత ఉద్యమమే మార్గమని అఖిల భారతీయ కోల్ పెన్షనర్స్ మహాసంగ్ (ఏబీకేపీఎంఎస్-బీఎంఎస్) నాయకులు పేర్కొన్నారు.గోదావరిఖని ఆర్సీఓఏ క్లబ్‌లో ఆదివారం నిర్వహించిన మహాసంగ్ ప్రథమ ద్వైవార్షిక మహాసభలో ఈ మేరకు పలు కీలక తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు.మహాసభకు జాతీయ అధ్యక్షుడు రమేష్ బల్లవార్ అధ్యక్షత వహించగా బీఎంఎస్ కోల్ సెక్టార్ ఇన్‌చార్జ్ కొత్తకాపు లక్ష్మారెడ్డి, కోల్ ఇండియా మాజీ సీఎండీ ప్రసాద్,ముఖ్యఅతిథులుగా హాజరై ప్రసంగించారు.పులి రాజారెడ్డి, మండల రమాకాంత్, సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బీఎంఎస్) ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.రమేష్ బల్లవార్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 7,23,949 మంది బొగ్గు గని పెన్షనర్లు ఉన్నారని,వారి హక్కుల పరిరక్షణకు బలమైన జాతీయ స్థాయి సంఘం అవసరమని పేర్కొన్నారు.కొత్తకాపు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం బొగ్గు గనుల్లో పనిచేస్తున్న కార్మికుల కంటే పెన్షనర్ల సంఖ్య అధికంగా ఉందన్నారు.భవిష్యత్తులో పెన్షన్ వ్యవస్థను పరిరక్షించేందుకు ప్రభుత్వం,యాజమాన్యం,కార్మిక సంఘాలు సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. కనీస పెన్షన్ రూ.10,000 అమలు కోసం బీఎంఎస్ నిరంతరం పోరాటం కొనసాగిస్తోందని, పెన్షనర్ల హక్కుల విషయంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు.కోల్ ఇండియా మాజీ సీఎండీ ప్రసాద్ మాట్లాడుతూ బొగ్గు పరిశ్రమ భవిష్యత్తు, బై-ప్రొడక్ట్స్, ఖనిజ వనరుల వినియోగంపై వివరించగా,పులి రాజారెడ్డి పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు.

**మహాసభలో ఆమోదించిన ప్రధాన తీర్మానాలు :**
కనీస పెన్షన్‌ను రూ.10,000కు పెంచాలి.పెన్షనర్ల కోసం ప్రత్యేక పోర్టల్ ఏర్పాటు చేయాలి. వీడీఏ పెన్షన్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి. సీపీఆర్ఎంఎస్ కార్డు లేని పెన్షనర్లకు కూడా కంపెనీ ఆసుపత్రుల్లో ఉచిత వైద్యం అందించాలి.ప్రతి సంస్థలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల్లో పెన్షనర్లకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలి.సీపీఆర్ఎంఎస్ కార్డు పొందేందుకు మరో అవకాశం ఇవ్వాలి.దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు మూడు నెలల మందులను ఒకేసారి అందించాలి.అవసరమైతే ప్రైవేట్ ఫార్మసీల ద్వారా మందుల సరఫరా చేయాలి.అత్యవసర వైద్య ఖర్చుల కోసం రూ.25,000 వరకు తక్షణ సహాయం అందించాలి.వైద్య బిల్లులను 45 రోజుల్లోగా క్లియర్ చేయాలి.సీపీఆర్ఎంఎస్ వైద్య పరిమితిని రూ.15 లక్షలకు పెంచాలి.అనంతరం కొత్తకాపు లక్ష్మారెడ్డి నూతన జాతీయ కమిటీని ప్రకటించారు.

# వర్షాకాలంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా అన్ని చర్యలు..

## - రామగుండం నగరపాలక సంస్థ మేయర్ మహంకాళి స్వామి..

**గోదావరిఖని, జనంసాక్షి:**
వర్షా కాలంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి అన్నారు.వివిధ డివిజన్ లలో పర్యటించి అభివృద్ధి పనులను పరిశీలించడంతో పాటు నాలా పూడిక తీత పనులను పర్యవేక్షించారు.ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని గత నాలుగు నెలలుగా సానిటేషన్‌స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఎక్కువగా ప్రభావం చూపే నాలాల్లో పూడిక తీత పనులు నిర్వహించడం జరిగిందని అన్నారు.అలాగే నాలాలో పెరిగిన పిచ్చి చెట్లు తొలగించడంతో నీళ్ళు ఎక్కడా నిలువకుండా సాఫీగా ప్రవహించి వరద ముప్పు ఉండదని అన్నారు.ఎంఎల్ఎ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వరద ప్రభావం చూపే ప్రాంతాల్లో కాంక్రీట్ తో కాలువల నిర్మాణం చేపట్టారని అన్నారు.ఉష్ణోగ్రతలు తగ్గిన నేపథ్యంలో రోడ్ల నిర్మాణాలు కూడా ప్రారంభమయ్యాయని అన్నారు.అంటువ్యాధుల నివారణపై కూడా ప్రత్యేక శ్రద్ధ పెట్టామని అన్నారు.కాగా మేయర్ ఉదయం 38,39 డివిజన్‌లలో ప్రవహిస్తున్న పెద్ద నాలాలో జరుగుతున్న పూడిక తొలగింపు పనులను స్థానిక కార్పొరేటర్ నెలకంటి రాముతో కలిసిపర్యవేక్షించారు.అనంతరం 46వ డివిజన్‌లో ట్రాన్స్ జెండర్ లకు కేటాయించిన ఇంటి స్థలాల ప్రాంతాన్ని పరిశీలించి అత్యవసరంగా శుభ్రం చేసి చదును చేయించవల్సిందిగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఆ తరువాత మేడిపల్లి, పికె రామయ్యకాలనీలలో పర్యటించారు. నిర్మాణంలో ఉన్న రోడ్డు పనులను పరిశీలించారు. ప్రతిపాదిత కాలువల నిర్మాణ ప్రాంతాలను కూడా పరిశీలించారు.అనంతరం పిజి కళాశాలలో ఉపన్యాసకులు, విధ్యార్థులతో కలిసి మొక్కలు నాటారు.రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయశీ మూల నుండి ప్రభుత్వ సార్వజనిక ఆసుపత్రి వైపు రోడ్డు వెడల్పు చేయడానికి గల అవకాశాలను కూడా పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన వెంట కార్పొరేటర్ దాసరి సాంబమూర్తి, డేవిడ్‌రాజు, నగరపాలక సంస్థ టిపిఓ నవీన్, ఎఇ తేజస్విని,నాయకులు మడిపెల్లి మల్లేశం, గడ్డం శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

# ఎస్సీ కమిషన్ చైర్మన్ వెంకటయ్యకు వినతీపత్రం..

గోదావరిఖని, జనంసాక్షి:
తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులాల (ఎస్సీ) కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యకు వినతిపత్రం ఇచ్చారు.మాల సంఘం రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు సోగాల వెంకటి, ప్రధాన కార్యదర్శి మర్రి ఐలయ్య ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణలో గ్రూప్-త్రీ పరిధిలోని మాల సామాజిక వర్గాలకు రోస్టర్ పాయింట్ల విషయంలో జరుగుతున్న అన్యాయాన్ని సవరించి,ఉద్యోగ,విద్యారంగాలలో వారికి రిజర్వేషన్ ప్రయోజనం సక్రమంగా అందేలా రోస్టర్ పాయింట్లను పునఃసమర్పించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రంలో షెడ్యూల్ కులాలకు (ఎస్సీ) చెందిన 59 ఉప కులాలను ఉద్యోగ, విద్యా రంగాలలో రిజర్వేషన్ ప్రయోజనాలు సమాన స్థాయిలో అందించే ఉద్దేశంతో గ్రూప్-వన్,టూ,త్రీ అనే మూడు వర్గాలుగా విభజించి ఆయా వర్గాలకు ప్రత్యేక రోస్టర్ పాయింట్లను ప్రభుత్వం రూపొందించిన విషయం తెలిసిందేనన్నారు.ఈ వర్గీకరణ వెనుక ఉద్దేశం అన్ని ఎస్సీ ఉపకులాలకు సమాన అవకాశాలు కల్పించడమే,అయినప్పటికీ ఆచరణలో గ్రూప్-త్రీ పరిధిలో ఉన్న మాల,అనుబంధ సామాజిక వర్గాలకు తీవ్రమైన అన్యాయం జరుగుతున్నట్టు గమనించామన్నారు. ప్రస్తుతం అమలులో ఉన్న రోస్టర్ పాయింట్ల విధానం వలన ముఖ్యంగా తక్కువ సంఖ్య పోస్టులు గల చిన్న తర ఉద్యోగ నోటిఫికేషన్‌లలో గ్రూప్-త్రీ వంతుగా వచ్చే రోస్టర్ పాయింట్లు చాలా సందర్భాలలో వర్తించకపోవడం వలన మాల, అనుబంధ కులాల రిజర్వేషన్లు ద్వారా రావలసిన వాస్తవ ప్రాతినిధ్యం లభించడం లేదని పేర్కొన్నారు. దాని ఫలితంగా అర్హులైన అభ్యర్థులు ఉన్నప్పటికీ రోస్టర్ పాయింట్ సర్దుబాటు లోపంతో వారికి ఉద్యోగ అవకాశాలు దక్కకుండా పోతున్నాయని వినతీపత్రంలో పేర్కొన్నారు.ఇది రాజ్యాంగం కల్పించిన సమాన అవకాశాల సూత్రానికి, అలాగే ఎస్సీ వర్గీకరణ వెనుక ఉన్న న్యాయ సూత్రానికి విరుద్ధంగా ఉన్నదన్నారు.

గ్రూప్-త్రీలో అంతర్భాగాలైన మాల దాని అనుబంధ సామాజిక వర్గాలకు ఉద్యోగ,విద్య అవకాశాలలో వారికి జనాభా దామాషాకు అర్హత తగిన విధంగా వాస్తవ ప్రాతినిధ్యం లభించే విధంగా ప్రస్తుతం రోస్టర్ పాయింట్ల విధానాన్ని పునః సమీక్షించి తగిన సవరణలను చేయవలసిందిగా వినతీపత్రంలో కోరారు.ముఖ్యంగా తక్కువ పోస్టులు నోటిఫికేషన్లలో సైతం గ్రూపు-త్రీ వర్గానికి రిజర్వేషన్ ప్రయోజనం తప్పనిసరిగా చేరేలా ప్రత్యేక మార్గదర్శకాలు రూపొందించవలసిందిగా ప్రభుత్వానికి సిఫారసు చేయాలని కోరారు.వినతీపత్రం ఇచ్చినవారిలో అధికార ప్రతినిధి కడప శ్రీహరి, సామాన్య కర్త నంది నరేష్, యువజన నాయకుడు కొండా సురేష్, మాల సంఘం సీనియర్ నాయకులు పిట్టల వెంకటి, నూకల మొండి, ఎరుకల లింగమూర్తి, అందుగుల లింగయ్య, దాసరి కిష్టయ్య, మాదాసి రామ్మూర్తి, మాల సంఘం నాయకులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రెడ్డి సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ తల్లికి పెద్ద ఎత్తున బోనాలు..

## వరుణ దేవుడు కరుణించాలంటూ ప్రత్యేక పూజలు.. ఐక్యతగా ఉంటూ సంఘం అభివృద్ధికి కృషి చేద్దామని పిలుపు..

**చిగురుమామిడి జులై 19(జనంసాక్షి):** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సీతారాంపూర్ గ్రామంలో రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ముస్కుల రమణారెడ్డి ఆధ్వర్యంలో అదివారం పోచమ్మ తల్లి బోనాలను పెద్ద ఎత్తున నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రతి గడప నుండి బోనం ఎత్తుకొని డప్పు చప్పుల్లు శివసత్తుల పూనకాలు బైండ్ల వారి నృత్యాలు,యువకుల కేరింతల నడుమ గ్రామంలోని పోచమ్మ తల్లి ఆలయానికి చేరుకొని అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించారు.ఆలయం ముందు పట్నం వేసి పోచమ్మ తల్లి చరిత్రను బైండ్ల పూజారులు భక్తులకు వివరించారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని,పంటలు బాగా పండాలని ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండేలా చూడాలని అమ్మవారిని వేడుకున్నారు. పోచమ్మ బోనాల పండుగలో బంధువుల రాకతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.రెడ్డిల ఐక్యతను చాటి చెప్పే విధంగా బోనాలను పెద్ద ఎత్తున నిర్వహించడం పట్ల సంఘం నాయకులకు మహిళలు కృతజ్ఞతలు తెలిపారు.రెడ్డి సంఘం సభ్యులంతా ఐక్యమత్యంతో ఉంటూ సంఘం అభివృద్ధికి,సభ్యుల సంక్షేమానికి కృషి చేయాలని పలువురు కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోగూరి లక్ష్మి మురహరి రెడ్డి,రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ముస్కుల రమణారెడ్డి,రెడ్డి సంఘం నాయకులు ముస్కుల సుధాకర్ రెడ్డి,ముస్కుల రాజిరెడ్డి,ముస్కుల కిష్టారెడ్డి,శ్యామకూర సంపత్ రెడ్డి,ముస్కుల రమణారెడ్డి,సంది రాజిరెడ్డి,గోగూరి వేణుమాదవ్ రెడ్డి,శ్యామకూర చంద్రశేఖర్ రెడ్డి,ఒంటెలరాజవర్దన్ రెడ్డి,గాదె రమణ రెడ్డి,ఒంటెల నారాయణ రెడ్డి,అమాండ్ల మాధవరెడ్డి,వంగాల రాజిరెడ్డి,శ్యామకూర సంజీవరెడ్డి,ముస్కుల శ్రీనివాస్ రెడ్డి,గాజె శ్రీనివాస్ రెడ్డి,ముస్కుల ఎల్లారెడ్డి,సంది శ్రీనివాస్ రెడ్డి,ఆలేటి రాజిరెడ్డి,మాజీవైస్ ఎంపీపీ బెతి రాజిరెడ్డి,మాజీ సర్పంచ్ లు గోలి బాపిరెడ్డి,శ్యామకూర శారద సంపత్ రెడ్డి,శ్యామకూర వెంకట్ రెడ్డి,పెద్ద సంఖ్యలో పాల్గొని సంతోషంగా గడిపారు.





## బోధన్ లో శోభాయానమానంగా జగన్నాథ రథయాత్ర

**బోధన్, జూలై 19 ( జనంసాక్షి ) :** బోధన్ లో ఆదివారం జగన్నాథ రథయాత్ర శోభాయానమానంగా సాగింది. ప్రభుజి, మాతాజీలు ఎంతో అందంగా జగన్నాథ విగ్రహాలను అలంకరించి రథాన్ని ముస్తాబు చేశారు. ఈ మేరకు ఆచన్ పల్లి అలివేలు మంగమ్మ ఆలయం నుండి ప్రారంభం అయిన జగన్నాథ రథయాత్ర కొత్త బస్టాండు, పాత బస్టాండ్ మీదుగా టీటీడీ కళ్యాణ మండపం వరకు చేరుకుంది. ఎంతోమంది భక్తులు రథయాత్రను భక్తిశ్రద్ధలతో లాగారు. మార్గమధ్యంలో పలు సాంస్కృతి కార్యక్రమాలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో శ్రీమాన్ అశోకాత్మ నితాయ్ దాస్, శ్రీమాన్ కేశవ కరుణానిధి దాస్, శ్రీమాన్ నిత్యరూప నరహరి దాస్, కరుణా నాథ్ కృష్ణ దాస్, శివరామ్ ప్రభుజీ, చల్లా నాగేశ్వర్ రావ్ ప్రభుజి, గోవింద్ దాస్ ప్రభుజీ, రత్నమయి రాధిక మాతాజీ తదితరులు పాల్గొన్నారు.



## ప్రమాణ పత్రం పొందిన ఆలయ అర్చకులు

**చొప్పదండి ,జూలై 19 (జనంసాక్షి);** కర్ణాటక రాష్ట్రంలోని దక్షిణామ్నాయ శృంగేరి శ్రీ శారదా పీఠం - శృంగేరి లో జరిగిన ప్రవచనకార శిక్షణ శిబిరంలో చొప్పదండి వెంకటేశ్వర మణికంఠ ఆలయ అర్చకులుపాలోజు చరణాచార్యులు పాల్గొని ప్రమాణ పత్రం అందుకున్నారు. భగవద్గీత ,రామాయణం ,వేదాంతం, సనాతన ధర్మ పరిరక్షణ ,అభ్యాస ప్రక్రియ పూర్తి చేసుకొని జగద్గురువులు శ్రీ విదు శేఖర భారతి సన్నిధానం వారిచే ప్రమాణపత్రం అందుకున్నారు.

## వీణవంక వర్షాలు కురవాలని రెండు గ్రామల దేవాలయాల్లో జలాబిషేకాలు సర్పంచ్ లు బావు సంపత్,గాజుల శంకర్

**వీణవంక జులై 19 (జనం సాక్షి)** వీణవంక మండలంలోని బొంతుపల్లి, గన్ముకుల రెండు గ్రామాలలో గ్రామస్థులు వర్షాలు సంవృద్ధిగా కురవాలని గ్రామస్థులు రెండు గ్రామాల్లో జల బీషేకాలు చేశారు.ఈ సందర్భంగా బొంతుపల్లి గ్రామ సర్పంచ్ బావు సంపత్,గన్ముకుల గ్రామ సర్పంచ్ గాజుల శంకర్,మాట్లాడుతూ వర్షా కాలం మొదలై సుమారు రెండు నెలలు అవుతున్నా వర్షాలు కురువ లేకపోవడంతో ఖరీఫ్ పంటల సాగు పై ప్రభావం చూపుతున్నదని,పత్తి మొలకెత్తినా వర్షాలు లేక పంట దెబ్బతినే పరిస్థితులు ఉన్నాయని వరి నాట్లు ఆలస్యం అవుతున్నాయని అన్నారు.వర్షాలు సమృద్ధిగా కురవాలని రైతులు పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ పోచమ్మ,హనుమాన్,వేమన చెట్టు,బొంతుపల్లి లో,గన్ముకుల గ్రామ దేవతలకు భక్తి శ్రద్ధలతో గ్రామస్తులుకలిసి కప్ప తల్లి ఆడుతూ జలాభిషేకం చేశారు.సాయంత్రం గ్రామస్థులు ఎల్బాక గ్రామంలో ఉన్న చౌడళమ్మ తల్లి వద్దకు బోనం యాట పిల్ల ట్రాక్టర్ లతో వెళ్ళారు.ఆతల్లికి పసుపు అలంకారం చేసి బోనం చేస్తే అట్టి తల్లి అలంకారాన్ని ఉంచుకోదని అందుకొరకైనా వర్షం కూస్తుందని గ్రామాల ప్రజలు నమ్ముతారు.రెండు గ్రామాల దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రెండు గ్రామాల సర్పంచులు గాజుల శంకర్,బావు సంపత్,ఉప సర్పంచ్ నర్సింహ రెడ్డి,అనిల్ రెడ్డి,శివాలయం చైర్మన్ జిన్నారపు శివకుమార్,మాజీ సర్పంచ్ జనార్ధన్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ చదువు జితేందర్ రెడ్డి,కర్ర మంజుల,చొప్పరి జ్యోతి,తాటికొండ పావని,పొన్నాల జ్యోతి,జె రత్నాకర్ రెడ్డి,సిహెచ్ జైపాల్ రెడ్డి,ముషిక ఎల్లయ్య,మోహన్ రెడ్డి,సమ్మయ్య, రాయమల్లు,తోపాటు రెండు గ్రామాల భక్తులు తదితరులు పాల్గొన్నారు.




## షార్ట్‌ఫిల్మ్‌లో ప్రజా ప్రయోజనాలే ప్రధానంగా ఉండాలి

### నంది అవార్డు గ్రహీతల సత్కార సభలో కొండేల మారుతి

**మంథని, జూలై 19, (జనంసాక్షి ) :** షార్ట్ ఫిల్మ్స్ మూవీ మేకర్స్ ఫోరం ఆధ్వర్యంలో నంది అవార్డు గ్రహీతల సత్కార సభ ఆదివారం మంథని విద్యార్థి యువత కర్యాలయంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థి యువత వ్యవస్థాపక అధ్యక్షుడు కొండేల మారుతి మాట్లాడుతూ.. షార్ట్ ఫిల్మ్స్ తీసేటప్పుడు వ్యాపార ధోరణి కాకుండా ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని చిత్రాలు రూపొందించాలని సూచించారు. సమాజానికి ఉపయోగపడే అంశాలను తెరకెక్కించడమే అసలైన సినిమా లక్ష్యం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్థాయి నంది అవార్డు గ్రహీతలతో పాటు, స్థానిక షార్ట్ ఫిల్మ్ నటీమణి పుష్ప, సుమధుర గాయని జవహరిని ఫోరం సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ సభకు అధ్యక్షత వహించిన చలనచిత్ర సెన్సార్ బోర్డు పూర్వ సభ్యులు బోగోజు శ్రీనివాస్ మాట్లాడుతూ సినిమా అంటే కేవలం వాణిజ్యం కోసమే కాకుండా జనహితం కోసం ప్రయోగాలు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. యువ దర్శకులు సామాజిక స్పృహతో సినిమాలు తీయాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్, రైటర్ నారమల్ల కృష్ణ, షార్ట్ ఫిల్మ్ హితులు మంచిడి రవితేజ గౌడ్, ధర్మేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పరామర్శ

**చొప్పదండి, జూలై 19 (జనం సాక్షి):** చొప్పదండి రైతు సంఘం మాజీ అధ్యక్షుడు గుర్రం రవీందర్ రెడ్డి శనివారం సాయంత్రం అకాల మరణం చెందగా ఆయన కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదివారం పరామర్శించి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. రవీందర్ రెడ్డి మృతదేహానికి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డిలు పూలమాలవేసి నివాళులర్పించారు. చొప్పదండి పట్టణంలోని మూడో వార్డు కౌన్సిలర్ చిల్ల అర్చన- శ్రావణ్ కుమారుడు మృతిచెందగా చిల్ల అర్చన- కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పరామర్శించారు.



## రేకుర్తిలో ఘనంగా ముదిరాజ్ కుల బంధువుల ఆషాఢ బోనాల వేడుకలు



**కరీంనగర్ కల్చరల్, జూలై 19, ( జనంసాక్షి)** కరీంనగర్ నగరంలోని రేకుర్తిలో ముదిరాజ్ కుల బంధువులు ఆషాఢమాస బోనాల సందర్భంగా పోచమ్మ తల్లి, పెద్దమ్మ తల్లికి భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు. సంప్రదాయబద్ధంగా నిర్వహించిన ఈ వేడుకల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ మాధవి కృష్ణ హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొని కుల బంధువులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆమె రాకతో ఉత్సవాలకు మరింత ఉత్సాహం నెలకొంది.ఈ ఏడాది ముదిరాజ్ కుల బంధువులందరూ ఐకమత్యాన్ని చాటుతూ ఒకే తాటిపైకి వచ్చి, కేవలం రెండు బోనాలను మాత్రమే సమర్పించడం విశేషంగా నిలిచింది. కుల సభ్యులంతా కలిసి నిర్వహించిన ఈ వేడుకలు భక్తి, ఐక్యతకు నిదర్శనంగా నిలిచాయి. మహిళలు, యువకులు, పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని బోనాల ఉత్సవాలను విజయవంతం చేశారు.

## పద్మశాలి సమాజసేవ సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు

**బోయిన్ పల్లి జులై 19 (జనం సాక్షి)** మండల కేంద్రమైన బోయినపల్లి లో పద్మశాలి సమాజ సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పోచమ్మ బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు నెత్తిన బోనంతో డప్పు చప్పుల మధ్య పోచమ్మ ఆలయానికి తరలి వెళ్లారు. అనంతరం పోచమ్మ దేవతకు నైవేద్యం సమర్పించారు. పిల్లాపాపలు చల్లగా ఉండాలని.. సమృద్ధిగా వర్షాలు కురవాలని పోచమ్మ దేవతకు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నల్లమోహన్, పద్మశాలి సమాజ సేవా సంఘం అధ్యక్షులు బిల్ల మల్లేశం తోపాటు సంఘ సభ్యులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## కనకదుర్గ అమ్మవారి ఆలయంలోఆషాడ మాసం బోనాల మహోత్సవం

**మల్లాపూర్, జులై 19(జనంసాక్షి)**
మండల కేంద్రంలోని శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో ఆషాడ మాసం బోనాల మహోత్సవ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ మరియు గ్రామ పంచాయతీ పాలక వర్గం ఆధ్వర్యంలో ఆదివారం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, లంకరణలు నిర్వహించి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని బోనాలు సమర్పించారు. మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో బోనాలతో ఆలయానికి చేరుకుని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయి ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. కార్యక్రమం విజయవంతం కావడానికి ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేపట్టగా, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ మహోత్సవంలో మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్




అమ్మవారికి 25000/- విరాళం ప్రకటించారు. అనంతరం సర్పంచ్ లక్ష్మణ్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కోసం ఆలయం నిర్మాణం మొదలు నుండి చిట్టీ కి ప్రతీ నెల 10,000 రూపాయలు నిరాటంకం గా కట్టుతున్నానని,ఆలయ పూజారి వేతనం కోసం ఎంతో కృషి చేసినాను,లక్ష ల డబ్బులు, బంగారం జమ ఉన్నప్పటికీ శాశ్వత సభ్యులు అని మెమెంటో పంపిణీ కార్యక్రమం గురించి ఆలయ కమిటీ వారు నాకు కనీస సమాచారం అందించలేరు అని వాపోయారు. రుద్ర రామ్ ప్రసాద్ 5000/- విరాళం తో పాటు మరికొందరు భక్తులు కలిసి ఒక లక్ష రూపాయలు కే. డీ. సీ. సీ బ్యాంకు లో డిపాజిట్ చేసారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ గడ్డం సోమ రెడ్డి,కైరా రామ గౌడ్, క్యాతం లక్ష్మా రెడ్డి,వార్డు సభ్యులు అల్లె లత –చంద్రయ్య, శనిగరాపు లావణ్య,సామజిక కార్యకర్త ఏనుగు వెంకట్ రెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులు,మరిపెల్లి మల్లయ్య, తోట రవీందర్ గ్రామ పెద్దలు,ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు, యువకులు మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.



## నగరంలో ఘనంగా దివంగత మాజీ మంత్రి చొక్కా రావు జయంతి వేడుకలు

**కరీంనగర్ అర్బన్, జులై 19 (జనంసాక్షి) :**
దివంగత మాజీ మంత్రి జువ్వాడి చొక్కారావు జయంతి సందర్భంగా నగరంలోని కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన చొక్కారావు జయంతి వేడుకలకు హాజరై విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్, సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... దివంగత నేత మా రాజకీయ గురువు చొక్కారావు జయంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పించడం జరిగింది. వారు రాజకీయాల్లో పారదర్శకత నీతికి నిజాయితీకి మారు పేరు వారిని ఆదర్శకంగా తీసుకొని జిల్లా రాజకీయాల్లో ఎదిగామని, వారి ఆశయాలు వారిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు పోతాం అని వారి జయంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉప్పుల అంజని ప్రసాద్, ఏం.డి తాజ్, ఆకారపు భాస్కర్ రెడ్డి, మల్లికార్జున రాజేందర్, మడుపు మోహన్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, పడిశెట్టి భూమయ్య, బోనాల శ్రీనివాస్, నిహాల్ అహ్మద్, వంగల విద్యాసాగర్, కామ్రెడ్డి రాంరెడ్డి, కిమ్ పహాద్ , మాదాసు శ్రీనివాస్, కంకణాల అనిల్ కుమార్, కుంభాల రాజు కుమార్, నాగుల సతీష్, ముక్క భాస్కర్, కుర్ర పోచయ్య, బత్తిని చంద్రయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎడపల్లిలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

**ఎడపల్లి, జూలై 19 ( జనంసాక్షి ) :**
ఎడపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎడపల్లి మండల అధ్యక్షులు పులి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ఆదివారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ శంకర్ నాయుడు మాట్లాడుతూ, బోధన్ నియోజకవర్గంలో ప్రభుత్వ ముఖ్య సలహాదారులు, ఎమ్మెల్యే పి సుదర్శన్ రెడ్డి చొరవతో నిరంతరం ప్రజలకు వైద్య ఖర్చులను ఆదుకోవడంలో ముందుంటున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు వివిధ రకాల వ్యాధులకు లోనై ఆసుపత్రి పాలైన వేళ సీఎం రేవంత్ రెడ్డి బాధితులకు అండగా ఆసరాగా ఉంటూ ప్రైవేట్ ఆస్పత్రులలో వైద్యం చేయించుకున్న కూడా వారికి ఆర్థిక సహాయంగా సీఎం రిలీఫ్ ఫండ్ ను అందిస్తూ వారి కుటుంబాల్లో అన్నగా, నేస్తంగా



ఉంటున్నారన్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి ఎడపల్లి మండల ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు దావూర్ రత్నాకర్ రెడ్డి, ఎడపల్లి ఉపసర్పంచ్ మచ్కూర్ గంగాధర్, బోధన్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొబ్బిలి శ్రీనివాస్, మండల కిసాన్ కేత్ అధ్యక్షుడు ఎక్కులూరి శివరాం ప్రసాద్, నవీన్, పురం శేఖర్, యాసాద రాజకుమార్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏకచక్ర శివాలయం చైర్మన్, సభ్యులకు ఘన సన్మానం



**బోధన్, జూలై 19 ( జనంసాక్షి ) :**
బోధన్ పట్టణంలోని ప్రఖ్యాత క్షేత్రం శ్రీ చక్రేశ్వర శివాలయం నూతన ఛైర్మన్ లక్ష్మణ్ పటేల్, కమిటీ సభ్యులను ఆదివారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ మేరకు శివాలయం ఆలయ చైర్మన్ లక్ష్మణ్ పటేల్, డైరెక్టర్లు సున్నం గంగాధర్, వీరప్పలను నియమించిన సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ బిర్కూర్ బుజ్జి, చంద్రయ్య, నవీన్, నారాయణ, లోకం శ్రీనివాస్, శంకర్ గౌడ్, రవిశంకర్ గౌడ్, ప్రసాద్ కిరాణా, పూజారి లింగం, కన్ను గౌడ్, సాగర్, తదితరులు పాల్గోన్నారు.

# వెల్జీపురం గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరం

ఇల్లంతకుంట జులై 19(జనంసాక్షి)
ఇల్లంతకుంట మండలం, వెల్జీపురం గ్రామంలో వంశీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో, గ్రామపంచాయతీ పాలకవర్గం సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. ప్రముఖ వైద్యులు డాక్టర్ నేరెళ్ల వంశీధర్ గౌడ్ (ఎండీ ) డాక్టర్ చేపూరి కపిల్ సాయి గౌడ్ (ఇఎన్ టి ) గ్రామ ప్రజలకు షుగర్, బిపి వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరంలో దాదాపు 300 మంది గ్రామస్తులు వైద్య సేవలు అందించారు .ఈ సందర్భంగా సర్పంచ్ నాయిని నవీన్ కుమార్ మాట్లాడుతూ ఉన్నత విద్యను అభ్యసించిన వైద్యులు తమ సామాజిక బాధ్యతగా మారుమూల ప్రాంతాల్లోని పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు, బీపీ ఓ షుగర్ పరీక్షలు నిర్వహించి, మందులు అందించడం అభినందనీయమని తెలిపారు. ఈ మెగా వైద్య శిబిరాన్ని వెల్జీపురంలో నిర్వహించిన వంశీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు




తెలిపారు. డాక్టర్ నేరెళ్ల వంశీధర్ గౌడ్ మాట్లాడుతూ తన అమ్మమ్మ స్వగ్రామమైన వెల్జీపురంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించి గ్రామ ప్రజలకు సేవలు అందించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన గ్రామపంచాయతీ పాలకవర్గానికి, గ్రామ ప్రజలకు తన బంధువులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కంకణాల శ్రావణి నరేష్ రెడ్డిమాజీ సర్పంచులు గుండ వెంకటేశం గౌడ్ ఓరం సాయిరెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండ సరోజన ముత్తయ్య గౌడ్
వార్డు సభ్యులు బొజ్జ శ్రీనివాస్ దేశెట్టి కవిత బాబు చందర్ వేములవాడ భారతి రాజేశం చిలువేరి సంతోష్ రెడ్డి బొల్లారం ప్రసన్నకుమార్ అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ ఓరెం రూప భార్గవ్ రెడ్డి యువజన సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన రోటరీ క్లబ్ ఆఫ్ బోధన్ సభ్యులు

**బోధన్, జూలై 19 ( జనంసాక్షి ) :**
రోటరీ క్లబ్ ఆఫ్ బోధన్ ఆధ్వర్యంలో ఆదివారం శ్రీనివాస స్కూల్ ప్రాంగణంలో పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా మొక్కలు నాటే కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ సభ్యులు మొక్కలు నాటి, ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. చెట్లు మనకు ప్రాణవాయువు, స్వచ్ఛమైన వాతావరణం, ఆరోగ్యకరమైన జీవనానికి ఆధారం అని పేర్కొన్నారు. ఒక మొక్క నాటుదాం... భవిష్యత్ తరాలకు పచ్చని ప్రకృతిని అందిద్దాం" అనే సందేశంతో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సభ్యులు అల్లె జనార్ధన్, విద్యార్థులు, స్థానికులు పాల్గొన్నారు.





## గన్నేవారి పల్లి లో కప్ప తల్లి ఆట

**ముస్తాబాద్ జులై 19 (జనంసాక్షి)**

ముస్తాబాద్ మండలం గన్నేవరి పల్లిలో గ్రామ సర్పంచ్ రేసు రఘు ఆధ్వర్యంలో వర్షాలు వర్షాలు కురువలని వరుణుడు కరుణించాలని ఎడ్ల కనికి కప్పతల్లి ని కట్టి ఇంటింటా తిరుగుతూ గ్రామస్తులు ఇంటి యజమానులు కప్పతల్లికి నీళ్లు పోస్తున్నారు. గ్రామంలోని ప్రతి ఇంటింటా తిరుగుతూ పాటలు పాడుతూ భజనాలు చేస్తూ వాన దేవుని వేడుకుంటూ కరుణించవయ్యా దేవుడా అని చేతులెత్తి మొక్కుతున్న రైతులు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గన్నె శ్రీకాంత్, ఉపసర్పంచ్, పంచాయతీ పాలకవర్గం, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి ఆర్థిక సాయం చెక్కుల పంపిణీ చేసిన సర్పంచ్ పెద్ది గారి యాదమ్మ



**ముస్తాబాద్ జూలై 19 (జనం సాక్షి)**

ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో ముఖ్యమంత్రి ఆర్థిక సాయం చెక్కుల పంపిణీ చేసిన సర్పంచ్ పెద్ది గారి యాదమ్మ శ్రీనివాస్. మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పోతుగల్ గ్రామ సర్పంచ్ పెద్దిగారి యాదమ్మ శ్రీనివాస్ పేర్కొన్నారు. పోతుగల్ గ్రామంలో లబ్ధిదారులకు ప్రభుత్వ చెక్కులను సర్పంచ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. మొత్తం రూ. 2,06,000 చెక్కులను 9 మంది లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో పోతుగల్ గ్రామ శాఖ అధ్యక్షుడు అనేమేని రాజు, కేశిగాని రాజయ్య,కాంగ్రెస్ పార్టీ ఎన్ఆర్ఐ సెల్ జిల్లా అధ్యక్షుడు తోట ధర్మేందర్, నాయకులు మెరుగు కిరణ్, మామిండ్ల ఆంజనేయులు, మాచర్ల బాలయ్య, రవి, అనమేని అంజయ్యలతో× పాటు గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గోనుగొప్పుల గ్రామంలో నీహ చిల్డ్రన్స్ హాస్పిటల్ వారి ఉచిత వైద్య శిబిరం

**భీంగల్ రూరల్,జులై 19 (జనంసాక్షి)**



భీంగల్ పట్టణంలోని గోనుగొప్పుల గ్రామంలో, సర్పంచ్ సేపూరు చరణ్ గౌడ్ మరియు నీహ చిల్డ్రన్స్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ఆదివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు కొనసాగిందని, అలాగే డాక్టర్ పి.సందీప్ కుమార్, నీహ హాస్పిటల్ మేనేజ్మెంట్ పర్యవేక్షణలో గ్రామ ప్రజలు పాల్గొని ఉచిత వైద్య శిబిరాన్ని వినియోగించుకున్నారని గ్రామ సర్పంచ్ వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు, గ్రామం పాలక వర్గం,గ్రామ కమిటీ అధ్యక్షుడు పాల్గొన్నారు.

## గ్రామీణ వైద్యుడు కళాకారుడికి సన్మానం

**జనంసాక్షి. గంగాధర మండలం:**



రంగారావుపల్లి గ్రామీణ వైద్యుడు మరియు కళాకారుడు ఇమ్మడోజు శ్రీనివాస్ జన సాహిత్య అకాడమీ వారి చేత జాతీయ కళా రత్న అవార్డు పొందినందుకు ఆదివారం రంగారావుపల్లి గ్రామపంచాయతీ పాలకవర్గం తరఫున గ్రామ సర్పంచ్ దాసరి శంకరయ్య. ఉపసర్పంచ్ దేవా బహదూర్ రెడ్డి వార్డు సభ్యులు. అంగన్వాడి టీచర్. వివో. గ్రామ ప్రజలు, పంచాయితీ సిబ్బంది ఘనంగా సన్మానించారు.

## సర్ ని పూర్తి చేసిన బిఎల్ఓ కు సన్మానం



**జనంసాక్షి గంగాధర**

మండలంలోనీ రంగారావుపల్లి గ్రామపంచాయతీ పరిధిలో భారత ఎలక్షన్ గణన నమోదు కార్యక్రమాన్ని100% పూర్తిచేసిన మొట్టమొదటి గ్రామ పంచాయితీ కావడానికి సహకరించిన గ్రామ బిఎల్ఓ దోమకొండ మోనిక, వార్డు సభ్యులు జక్కుల ప్రశాంత్, గ్రామపంచాయతీ సిబ్బంది దోమకొండ శ్రీనివాస్,మచ్చ మహేశ్వరీలకు గ్రామపంచాయతీ పాలకవర్గం తరఫున ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దాసరి శంకరయ్య. ఉప సర్పంచ్ ద్యావ బహదూర్ రెడ్డి. వార్డు సభ్యులు, అంగన్వాడి టీచర్, వివో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎస్సారఆర్ ప్రభుత్వ కళాశాలలో అతిథి అధ్యాపకుల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

**కరీంనగర్ టౌన్, జూలై 19, ( జనం సాక్షి)**

ఎస్సారఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (అటానమస్), కరీంనగర్‌లో ఖాళీగా ఉన్న అతిథి అధ్యాపకుల పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. రామకృష్ణ తెలిపారు. మొత్తం వివిధ విభాగాల్లో ఖాళీలు ఉన్నాయి. వీటిలో తెలుగు-4, ఇంగ్లీష్-5, బీకాం (బీఎఫ్ఎస్ఐ)-1, కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్స్-5, బీబీఏ-2, బిజినెస్ అనలిటిక్స్-1, బీకాం ఫైనాన్స్-1, బీకాం రిటైల్ ఆపరేషన్స్-1, డేటా సైన్స్-1, బీసీఏ-2, ఫిషరీస్-1, స్టాటిస్టిక్స్-1, క్రాప్ ప్రొడక్షన్-1, మైక్రోబయాలజీ-1, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మిషన్ లెర్నింగ్-1, ఎకనామిక్స్-1, బీఎస్సీ హానర్స్-2, హెల్త్ కేర్-1, జువాలజీ-1, ఫుడ్ సైన్స్ అండ్ క్వాలిటీ కంట్రోల్-1 పోస్టులు ఉన్నాయి. కమిషనర్ ప్రొసీడింగ్స్ నిబంధనల మేరకు పోస్టు గ్రాడ్యుయేషన్‌లో కనీసం 55 శాతం మార్కులు సాధించిన అభ్యర్థులు అర్హులు. నెట్, సెట్, పీహెచ్‌డీ అర్హతలు, బోధనా అనుభవం ఉన్న వారికి అదనపు వెయిటేజీ ఉంటుందని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు జూలై 20, 2026 సాయంత్రం 4 గంటలలోపు తమ బయోడేటాతో పాటు దరఖాస్తులను ఎస్సారఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. దరఖాస్తుదారులకు జూలై 22, 2026 ఉదయం 10 గంటలకు ప్రిన్సిపాల్ చాంబర్‌లో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అభ్యర్థులు ఇంటర్వ్యూకు హాజరయ్యే సమయంలో ఒరిజినల్ విద్యార్హత సర్టిఫికెట్లను తప్పనిసరిగా వెంట తీసుకురావాలని ప్రిన్సిపాల్ సూచించారు.

## మేడిపల్లి పోలీస్ స్టేషన్లో ఇద్దరు వ్యక్తులపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు : మేడిపల్లి ఎస్సై శ్రీధర్ రెడ్డి

**మేడిపల్లి,జూలై 19 (జనంసాక్షి):**

జగిత్యాల జిల్లాలోని మేడిపల్లి మండల స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎం శ్రీధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం, నిర్మల్ జిల్లా కడెం మండలానికి చెందిన శ్యాంసుందర్ ఎస్సీ మాదిగ అనే వ్యక్తి కోరుట్ల కు చెందిన కారు కన్సల్టెంట్ పార్ట్నర్స్ అయినా ఇద్దరు వ్యక్తులపై కారు కొనుగోలు లావాదేవీల విషయంలో గత రెండు సంవత్సరాలుగా వివాదం నడుస్తుండగా,తేదీ 17.07.2026 శుక్రవారం రోజున మధ్యాహ్నం మేడిపల్లి శివారులోని ఎస్సారెస్పీ కెనాల్ దగ్గర ఎన్ హెచ్-63 పై తన కారులో జగిత్యాలకు వెళ్తున్న శ్యాంసుందర్ని కోరుట్లకు చెందిన కారు కన్సల్టెన్సీ పార్ట్నర్స్ అయినా 1. అష్రఫ్ ఖాన్, 2. షేక్ అహ్మద్ లు వారి కారుతో అడ్డగించి,కొట్టినట్టు శ్యాంసుందర్ ఫిర్యాదు మేరకు పైన తెలిపిన ఇద్దరి వ్యక్తులపై ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.

## అక్రమంగా ఇసుకను తరలిస్తున్న బొలెరో (పికప్) వాహనం పట్టివేత

**కేసు నమోదు చేసిన ఎస్సై నరేందర్ రెడ్డి**

**గన్నేరువరం, జులై 19 (జనంసాక్షి):**



గన్నేరువరం మండలంలోని గుండ్లపల్లి ఎక్స్ రోడ్ రహదారిలో అక్రమంగా తరలిస్తున్న ఇసుక బొలెరో (పికప్) వాహనాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై జి. నరేందర్ రెడ్డి తెలిపారు. ఆదివారం పోలీస్ సిబ్బంది గస్తీ నిర్వహిస్తున్న సమయంలో గుండ్లపల్లి ఎక్స్ రోడ్ వద్ద తిమ్మాపూర్ మండలం రేణికుంట వాగు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక ను సిద్దిపేటకు తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నట్లు తెలిపారు. వాహన డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. బొలెరో (పికప్) ను సీజ్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.



## ఆపదలో ఉన్న యువకుడికి ఆర్థిక సహాయం చేసిన వాలీబాల్ సంఘం సభ్యులు

**గంగాధర మండలం:జనంసాక్షి**

ఆపదలో ఉన్న యువకునికి ఆర్థిక సహాయం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు మధురానగర్ వాలీబాల్ సంఘం సభ్యులు. గంగాధర గ్రామం నిరుపేద కుటుంబానికి చెందిన యువకుడు ఊరడి సాయికుమార్ ప్రమాదానికి గురై నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా విషయం తెలుసుకున్న మధురానగర్ వాలీబాల్ టీమ్ సభ్యులు మానవత్వాన్ని చాటుతూ టీమ్ సభ్యుల తరఫున (16000)పదహారు వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి సభ్యునికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసి. సాయికుమార్ త్వరగా కోలుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు.



## మొక్కలను నాటుదాం.. సంరక్షిద్దాం ధనపురి సాగర్

**కరీంనగర్ టౌన్, జూలై 19, ( జనం సాక్షి)**

హోమ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరం మొక్కలను నాటుదాం.. వాటిని సంరక్షించే బాధ్యతను స్వీకరిద్దాం అనే నినాదంతో రూపొందించిన వాల్ పోస్టర్‌ను సంస్థ కార్యాలయంలో వ్యవస్థాపకులు ధనపురి సాగర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి, దాని సంరక్షకులుగా బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి విద్యార్థి, ప్రతి కుటుంబం, ప్రతి సంస్థ ఈ బాధ్యతను




స్వీకరిస్తే మన ప్రాంతం పచ్చదనంతో కళకళలాడుతుందని పేర్కొన్నారు. పర్యావరణాన్ని కాపాడటం అంటే మన భవిష్యత్తును రక్షించుకోవడమేనని, అందుకే ఈ మహత్తర ఉద్యమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, విరివిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎలగందుల సత్యనారాయణతో పాటు సంస్థ సభ్యులు టి. తిరుపతి, విక్రమ్, రమేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# రాత్రి పూట పోలీసుల భద్రతకు ఊరట..

## సెంట్రింగ్ లైట్లు వెలుగులోకి

**కామారెడ్డి ప్రతినిధి, జూలై19 (జనంసాక్షి):** కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులో రాత్రి వేళల్లో విధులు నిర్వహించే పోలీసు పెట్రోలింగ్ సిబ్బందికి ఎదురవుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, కౌన్సిలర్ కొత్తపల్లి లలిత?చిట్టిబాబు ఆధ్వర్యంలో సెంట్రింగ్ లైట్లను తిరిగి వెలిగేలా చర్యలు చేపట్టారు. సీఐఎస్సార్ కార్యాలయం ముందు, పెట్రోల్ బంక్ సమీపంలో ఏర్పాటు చేసిన సెంట్రింగ్ లైట్లు గత కొంతకాలంగా పనిచేయకపోవడంతో ఆ ప్రాంతంలో చీకటి నెలకొని, రాత్రి పెట్రోలింగ్ నిర్వహించే పోలీసులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వాస్తవానికి ఈ ప్రాంతంలో బ్రిడ్జి కింద తగినంత వెలుతురు అవసరమని స్థానికులు కూడా అభిప్రాయపడుతున్నారుఈ సమస్యను గుర్తించిన 13వ వార్డు కౌన్సిలర్ కొత్తపల్లి లలిత?చిట్టిబాబు చొరవ తీసుకుని సంబంధిత అధికారులతో మాట్లాడి, ఈ రోజు నుంచి సెంట్రింగ్ లైట్లు తిరిగి వెలిగేలా చర్యలు చేపట్టారు. దీంతో రాత్రి వేళల్లో పోలీసుల పెట్రోలింగ్ మరింత సులభంగా సాగడంతో పాటు ప్రజలకు కూడా భద్రతా భావం పెరుగుతుందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. స్థానిక సమస్యల పరిష్కారానికి కౌన్సిలర్ వెంటనే స్పందించి చర్యలు తీసుకోవడం అభినందనీయమని ప్రజలు పేర్కొన్నారు.





# బహుజన రాజ్య స్థాపనకు బీఎస్పీ పిలుపు ?

## కామారెడ్డి సభకు భారీగా హాజరుకావాలి

కామారెడ్డి ప్రతినిధి జూలై 19 (జనం సాక్షి )
బాన్సువాడరానున్న ఎన్నికల్లో బహుజనుల హక్కుల కోసం పోరాడుతూ తెలంగాణలో బహుజన రాజ్యం స్థాపన లక్ష్యంగా ముందుకు సాగాలని బీఎస్పీ ఛీఫ్ జోన్ ఇంచార్జ్ అడ్వకేట్ నిషాని రామచంద్రం పిలుపునిచ్చారు. జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.
ఈ సందర్భంగా రోడ్లు భవనాల అతిథి గృహంలో జరిగిన సమావేశంలో మహాత్మా జ్యోతిరావ్ పూలే, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, మాన్యవర్ కాన్షీరామ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం మాట్లాడుతూ, ఈ నెల 26న కామారెడ్డిలో జరిగే ఛత్రపతి సాహూజీ మహారాజ్ రిజర్వేషన్ల దివసోత్సవ సభకు వేలాదిగా హాజరుకావాలని యువతకు పిలుపునిచ్చారు. దేశంలో మరియు రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలు బహుజనుల ప్రయోజనాలకు విరుద్ధంగా పనిచేస్తున్నాయని విమర్శించారు. బీసీలకు సరైన రిజర్వేషన్లు అమలు కాకపోవడానికి ప్రధాన కారణం ప్రధాన రాజకీయ పార్టీలేనని ఆరోపించారు. మాన్యవర్ కాన్షీరామ్ పోరాట ఫలితంగానే బీసీలకు 27 శాతం రిజర్వేషన్లు అమలులోకి వచ్చాయని గుర్తుచేశారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రజలంతా ఒక్కటై బహుజన్ సమాజ్ పార్టీ అధినేత్రి కుమారి మాయావతి నాయకత్వంలో పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జోన్ ఇంచార్జ్ గైని గంగాధర్, పార్లమెంట్ ఇంచార్జ్ ఉబ్బిత్వార్ రోహిదాస్, జిల్లా అధ్యక్షుడు మాలోత్ హరిలాల్ నాయక్, సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు గొల్ల సతీష్, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సేవా సప్తహలో భాగంగా వృక్షార్పణ

## "మొక్కలు నాటుదాం.. పర్యావరణాన్ని కాపాడుదాం" నినాదంతో మొక్కలు నాటిన విహెచ్‌పీ ? బజరంగ్ దళ్ నాయకులు

**నిజాంసాగర్, జూలై 19 (జనంసాక్షి):** విశ్వ హిందూ పరిషత్, బజరంగ్ దళ్ మహమ్మద్‌నగర్ మండల ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహిస్తున్న సేవా సప్తహ కార్యక్రమంలో భాగంగా బూర్గుల్ గేట్ హనుమాన్ ఆలయం ప్రాంగణంలో వృక్షార్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా "మొక్కలు నాటుదాం.. పర్యావరణాన్ని కాపాడుదాం" అనే నినాదంతో పలువురు కార్యకర్తలు మొక్కలు నాటి వాటి సంరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణకు వృక్షార్పణే ఉత్తమ మార్గమని, ప్రతి వ్యక్తి కనీసం ఒక మొక్కను నాటి పెంచాలని నాయకులు సూచించారు. ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ సంఘటన మంత్రి వినోద్ కుమార్, జిల్లా సహ సంయోజక్ మొట్ట సంతోష్, రవికిరణ్, మోహన్, ప్రవీణ్, శ్రవణ్‌తో పాటు బజరంగ్ దళ్ కార్యకర్తలు మరియు స్థానిక యువకులు పాల్గొన్నారు.



# ఆర్య క్షత్రియుల ఐక్యతే లక్ష్యం

## బలోపేతానికి కార్యాచరణ ప్రారంభం

సదాశివనగర్,జూలై19 (జనంసాక్షి):
ఆర్య క్షత్రియ సమాజం అభివృద్ధి, ఐక్యత, యువతలో సామాజిక చైతన్యం పెంపొందించే లక్ష్యంతో సదాశివనగర్ మండల ఎక్స్ రోడ్డులో ఆర్య క్షత్రియ కుల పెద్దలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు పెద్దలు మాట్లాడుతూ.. ఛత్రపతి శివాజీ మహారాజ్ జీవితం, ధైర్యసాహసాలు, నాయకత్వ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని సమాజ అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమాజంలో ఐక్యతను మరింత బలోపేతం చేయడానికి మండల స్థాయిలో త్వరలో కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. విద్య, ఉపాధి, సామాజిక సేవా కార్యక్రమాల్లో ఆర్య క్షత్రియ యువత చురుకుగా పాల్గొనేలా కార్యాచరణ రూపొందిస్తామని వెల్లడించారు. అంతేకాకుండా, సమాజ హక్కుల పరిరక్షణ, పరస్పర సహకారం, యువతకు మార్గదర్శకత్వం కల్పించడం వంటి అంశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. సమాజ బలోపేతానికి ప్రతి కుటుంబం భాగస్వామ్యం కావాలని పెద్దలు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆర్య క్షత్రియ కుల పెద్దలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# బోనం ఎత్తుకున్న పోచారం..

## బాన్సువాడలో ఘనంగా బోనాల సంబరాలు

**కామారెడ్డి ప్రతినిధి జూలై 19 ( జనం సాక్షి )**
బాన్సువాడ ఆషాఢ మాసం సందర్భంగా పాత బాన్సువాడ సంగమేశ్వర కాలనీలోని జోడ్ కనకదుర్గా దేవి ఆలయంలో బోనాల పండుగ ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహా దారుడు పోచారం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మన్ కాసుల బాలరాజు పాల్గొన్నారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి స్వయంగా బోనం ఎత్తుకుని ఊరేగింపులో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం అమ్మవారిని దర్శించుకుని, ఎలినో ప్రభావంతో ఏర్పడిన వర్షాభావ పరిస్థితులు తొలగి సమృద్ధిగా వర్షాలు కురవాలని, పాడి పంటలు పుష్కలంగా పండాలని, ప్రజలు సుఖశాంతులతో జీవించాలని భక్తితో ప్రార్థించారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బాన్సువాడ పట్టణానికి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు భారీగా పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేశారు.



# సుభాష్ రోడ్‌లో నూతన రామ్ ఫుట్‌వేర్ షాప్ ప్రారంభించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి

కామారెడ్డి, జూలై 19:(జనంసాక్షి): కామారెడ్డి పట్టణంలోని సుభాష్ రోడ్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన రామ్ ఫుట్‌వేర్ షాపును టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి గారు ఘనంగా ప్రారంభించారు.



ఈ సందర్భంగా షాపు యజమానులకు శుభాకాంక్షలు తెలియజేసిన గడ్డం చంద్రశేఖర్ రెడ్డి గారు, వ్యాపారంలో అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ప్రజలకు మంచి నాణ్యత కలిగిన పాదరక్షలను అందుబాటు ధరలకు అందిస్తూ వినియోగదారుల విశ్వాసాన్ని పొందాలని సూచించారు. కస్టమర్ల సంతృప్తే వ్యాపార విజయానికి మూలం. నాణ్యమైన ఉత్పత్తులను సరసమైన ధరలకు అందించడం ద్వారా మంచి పేరు సంపాదించుకోవాలి" అని ఆయన అన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో, డిసిసి జనరల్ సెక్రెటరీ,నిమ్మ విజయకుమార్ రెడ్డి,జూలూరు సుధాకర్,మున్సిపల్ కౌన్సిలర్లు,గడ్డమీది మహేష్,మాజీ కౌన్సిలర్లు,పంపరి శ్రీనివాస్, జమీల్,చాట్ల వంశీ,పిడుగు సాయిబాబా, రంగ రమేష్ గౌడ్,యూత్ నాయకులు, శశి,మున్ను అరుణ్, రాహుల్, చంద్రశేఖర్,ఆకాష్, తదితరులు పాల్గొన్నారు.

# తాడ్వాయి పశువైద్య కేంద్రంపై వరద ముప్పు

## ప్రతి ఏడాది అదే సమస్య

**కామారెడ్డి ప్రతినిధి జులై 19 (జనం సాక్షి)** కామారెడ్డి జిల్లా తాడ్వాయి పశువైద్య కేంద్రం ప్రతి వర్షాకాలంలో వరద ముప్పును ఎదుర్కొంటోంది. పశు వైద్య కేంద్రం సమీపంలోని గుట్టపై నుంచి భారీగా ప్రవహించే వర్షపు నీరు ఆసుపత్రి ఆవరణలోకి చేరడంతో సిబ్బంది, పశుపాలకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నీరు నిల్వ ఉండటంతో ఆసుపత్రి సేవలకు అంతరాయం కలగడమే కాకుండా, పశువులను చికిత్స కోసం తీసుకువచ్చే రైతులు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతి ఏడాది ఇదే పరిస్థితి నెలకొంటున్నప్పటికీ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గుట్టపై నుంచి వచ్చే వరద నీటిని మళ్లించే విధంగా డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేసి, పశువైద్య కేంద్రాన్ని వరద ముప్పు నుంచి రక్షించేందుకు సంబంధిత అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని రైతులు, ప్రజలు కోరుతున్నారు.



# బీబీపేటకు రూ.17.50 లక్షలతో నూతన పశువైద్య ఆసుపత్రి మంజూరు

## రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీకి కృతజ్ఞతలు తెలిపిన సర్పంచ్ సాద్విక సాయినాథ్

**కామారెడ్డి ప్రతినిధి, జూలై 19 (జనం సాక్షి):**
బీబీపేట మండలంలో పశుసంవర్ధక రంగానికి మరింత ఊతమిచ్చేలా రూ.17.50 లక్షల వ్యయంతో నూతన పశువైద్య (వెటర్నరీ) ఆసుపత్రిని రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ మంజూరుకు కృషి చేసిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీని బీబీపేట గ్రామ సర్పంచ్ సాద్విక సాయినాథ్ మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.
ఈ సందర్భంగా సర్పంచ్ సాద్విక సాయినాథ్ మాట్లాడుతూ, బీబీపేట మండలంలో పశువైద్య సేవలకు ఎంతో అవసరమైన నూతన ఆసుపత్రి మంజూరవడం పశుపాలకులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ఆసుపత్రి అందుబాటులోకి రావడంతో పశువులకు సకాలంలో వైద్య సేవలు, టీకాలు, చికిత్సలు అందడంతో పాటు పశుసంపద అభివృద్ధికి తోడ్పాటుగా నిలుస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో పశుసంవర్ధక రంగాన్ని బలోపేతం చేయడం ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. రైతులు, పశుపాలకులకు మెరుగైన సేవలు అందేలా అవసరమైన మౌలిక వసతులను కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి మంజూరుకు సహకరించిన రాష్ట్ర ప్రభుత్వానికి, సంబంధిత అధికారులకు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. కొత్త పశువైద్య ఆసుపత్రి త్వరితగతిన నిర్మాణం పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.

